# అజయ్ గెలుపు కాంక్షిస్తూ ప్రచారం



ప్రచారం చేస్తున్న పువ్వాడ జయశ్రీ, కోడలు సాయిశిరిణి

ఖమ్మం, నవంబర్ 18: ఖమ్మం నగరం 9వ డివిజన్ రోటరీ నగర్‌లో పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ పువ్వాడ జయశ్రీ, వారి కోడలు సాయిశిరిణి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం ఒకప్పుడు ఎలా ఉండేది ఖమ్మం.. నేడు ఎలా ఉంది ఖమ్మం ప్రజలు గమనించి అభివృద్ధిని కొనసాగిస్తున్న అజయ్‌ను గెలిపించాలని కోరారు. ఖమ్మం లో ప్రతి డివిజన్‌లో ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించారని, మీ సహకారంతో మరింత అభివృద్ధి చేయాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, నాయకురాలు గుండపనేని జయ, బానోత్ ప్రమీల, బండ్ల రుక్మిణి, జయారెడ్డి, పొదిల నాగరాజు, బండ్ల నరసింహారావు, మందడపు కృష్ణారావు, గోగుల వీరయ్య, రమణ, లక్ష్మణ్, కృష్ణ, పరిటాల రవి, అమనబోయిన ఉదయ్, మాచర్ల పృథ్వి, విజయ్, విశాల్, మాధవ్, ఫహీమ్, నవీన్ ఉన్నారు.

## రెజోనెన్స్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 18: నగరంలోని రెజోనెన్స్ ఇన్ఫో పాఠశాల ఆధ్వర్యంలో శనివారం ఆల్ ది బెస్ట్ ఇండియా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియాతో జరుగనున్న ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్‌లో భారత విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కటిక చీకట్లే

**బీఆర్ఎస్ రాగానే సన్నబియ్యం, రూ.400కే గ్యాస్**

**పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి వర్తింపు**

**ఇంటింటి ప్రచారంలో పువ్వాడ అజయ్‌కుమార్**



ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 18: కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కటిక చీకట్లేనని, బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెండుతుందని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని 21వ డివిజన్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. మన కళ్ళ ముందే జరిగిన అభివృద్ధి కనిపిస్తుంటే వేరే పార్టీలు మనకు అవసరమా.. అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాల గురించి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే సన్నబియ్యం, ఇంటింటికి కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్, ప్రతి సంవత్సరం పెన్షన్ పెంపు ఇలా అనేక పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తుమ్మల ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని, ఎలక్షన్స్ వచ్చే సరికి అన్ని అబద్ధాలు.. అసత్యాలు చేస్తూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో ఎలాగైనా గెలవాలి అనే కుట్ర బుద్ధితో బీఆర్ఎస్ నాయకులకు ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు దిగడం చూస్తుంటే.. ఓటమిని ముందే చూసినట్లు అనిపిస్తుంన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆళ్ల నిరీశా, ప్రశాంతలక్ష్మి, షకీనా తదితరులు పాల్గొన్నారు.



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న పువ్వాడ


## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **వసంత కుటుంబరావు, వయస్సు :** 51సం||లు, తండ్రి : వీరారావు, **వృత్తి** : వెల్డింగ్ వర్క్, **నివాసం :** ఇ.నెం. 6-79/1, మెయిన్ రోడ్, కిష్టారం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం మరియు ఖమ్మం జిల్లా పరిషత్ సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో కిష్టారం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కిష్టారం గ్రామ పంచాయితీలో గల సర్వే నెంబరు : 358/అ/ఆ, 358/ఆ, **డాక్యుమెంట్ నెంబర్ : 3592/2020** మింజుమలే ప్లాటు నెం. 1 దాఖలా విస్తీర్ణము : 360 చ||గ|| నివేశన స్థలము స్థిరాస్థినకు హద్దులు :**తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 62 అడుగులు, **పడమర** : గణపతి గారి స్థలము, ఆస్తి కొలత 52 అడుగులు, **ఉత్తరం** : 20 అడుగుల వెడల్పు గల దారి, ఆస్తి కొలత, 52 అడుగులు, **దక్షిణము** : గవర్నమెంట్ వారి హాస్టల్, ఆస్తి కొలత 52 అడుగులు.

**జి.హరేందర్ రెడ్డి**

అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542


# అభివృద్ధికే పట్టం కట్టండి

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు**



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపాలెం, నవంబర్ 18: ఖమ్మం నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దిన మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కే పట్టం కట్టాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజయ్‌కుమార్ గెలుపు.. అభివృద్ధికి మలుపు అవుతుందని, నిత్యం అందుబాటులో ఉండే అభ్యర్థి గెలుపుతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ షఫీ, కాంపాటి రవి, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు. 2వ డివిజన్‌లో నర్రా యల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో కుర్రా మాధవరావు, చిలుమూరు కోటి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఖమ్మం

I.A.No. 3/2020

In

O.S.No. 112/2017

**బిట్వీన్ :–** మదూరి శ్రీనివాసరావు, తండ్రి : లేట్ మదూరి చంద్రయ్య, వయస్సు : 57 సం||లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 5-3-2, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా ...వాది

మరియు

1. మదూరి శంకర్ రావు, తండ్రి : లేటు మదూరి చంద్రయ్య, వయస్సు : 61సం||లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా.
2. మదూరి వీర మోహన్, తండ్రి : మదూరి చంద్రయ్య, వయస్సు : 59సం||.లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 7-6-38, శుక్రవారపుపేట, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా.
3. మదూరి కొండల్‌రావు, తండ్రి : లేటు మదూరి వెంకట నారాయణ, వయస్సు : 42సం||లు, వృత్తి : ఇంటర్ నెట్ మరియు కమీషన్ బిజినెస్, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా.
4. మదూరి సబిత, వయస్సు : 30 సం|.లు, వృత్తి : గృహిణి, భర్త : కొండల్ రావు, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.4
5. మదూరి జయంత్ కృష్ణ, వయస్సు : 27సం||లు, తండ్రి : మదూరి శంకర్‌రావు, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.5
6. మదూరి ఉషారాణి, వయస్సు : 43 సం||లు, వృత్తి : గృహిణి, భర్త : మదూరి వీర మోహన్, నివాసం : ఇ.నెం. 7-6-33, పాకబండ ఏరియా, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా ...ప్రతివాది నెం.7
7. మదూరి వెంకట పవణ్ నిహార్, వయస్సు : 19సం||లు, తండ్రి : మదూరి వీరమోహన్, నివాసం : ఇ.నెం. 7-6-33, పాకబండ ఏరియా, ఖమ్మం నగరం. ...ప్రతివాది నెం.12
8. గుడిపుడి మాధవరావు, వయస్సు : 46సం||లు, వృత్తి : బిజినెస్, తండ్రి : రంగయ్య, నివాసం : ఇ.నెం. 4-69/10/2, శ్రీరాంనగర్, రోడ్డు నెం.3, దంసలాపురం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.13
9. దుద్దుకూరి మాధవరావు, వయస్సు : 59 సం||లు, వృత్తి : వ్యవసాయం, తండ్రి : వెంకయ్య, నివాసం : ఇ.నెం. 3-5-178/ఎ, పంపింగ్ వెల్ రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.14
10. తాళ్ళూరి నాగేశ్వరరావు, తండ్రి : హుస్సేనయ్య, వయస్సు : 51 సం||లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 4-28, శ్రీరాంనగర్, ధంసలాపురం, ఖమ్మం నగరం. ...ప్రతివాది నెం.15
11. గుర్రం ఉదయ్‌కుమార్, తండ్రి: కోటేశ్వరరావు, వయస్సు : 34 సం||లు, వృత్తి : ప్రైవేట్ ఎంప్లాయి, నివాసం : ప్రైవేట్ ఎంప్లాయి, నివాసం : ఇ.నెం. 4-21/7, రోడ్డు నెం. 4 శ్రీరాంనగర్, దంసలాపురం, ఖమ్మం నగరం, ...ప్రతివాది నెం.16
12. తాతా వీరకుమారి, తండ్రి: ప్రసాదరావు, వయస్సు : 44 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 3-73, లచ్చగూడెం గ్రామం, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.17
13. తాళ్ళూరి కృష్ణయ్య, వయస్సు 44 సం||లు, వృత్తి : ప్రభుత్వ ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 7-6-33, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.18
14. పాండవుల భాస్కర్, వయస్సు : 37 సం||లు, వృత్తి : ప్రవేట్ ఎంప్లాయి, తండ్రి: అంజయ్య, నివాసం : ఇ.నెం. 5-5-134/9, ముస్తాఫానగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.19
15. లగడపాటి పున్నయ్య, వయస్సు : 62 సం||లు, వృత్తి : వ్యవసాయం, తండ్రి : పుల్లయ్య, నివాసం : ఇ.నెం. 5-5-189/320, సంబాని నగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.20
16. పరకాల నిర్మల, వయస్సు : 50సం||లు, వృత్తి : గృహిణి, భర్త : ఉపేంధర్ రావు, నివాసం : ఇ.నెం. 3-3-76, ఓల్డుబజార్, శివాలయం గుడి దగ్గర, మహబూబాబాద్ టౌన్ & డిస్ట్రిక్ట్. ...ప్రతివాది నెం.21
17. దుద్దుకూరి హేమ, వయస్సు : 25 సం||లు, వృత్తి : డాక్టర్, తండ్రి : మాధవరావు, నివాసం : ఇ.నెం. 3-5-178/ఎ, పంపింగ్‌వెల్ రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.22
18. తాతా ప్రసాద్, వయస్సు : 50సం||లు, వృత్తి : వ్యవసాయం, తండ్రి: సీతారామయ్య, నివాసం : ఇ.నెం. 3-73, లచ్చగూడెం గ్రామం, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.23
19. మదూరి స్వాతి పళని, తండ్రి: మదూరి శంకర్‌రావు, వయస్సు : 34 సం||లు, వృత్తి : ప్రవేట్ ఎంప్లాయి, నివాసం : ఇ.నెం. 5-3-2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.25

**నోటీసు**

పైన తెలిపిన వాది, పైన తెలిపిన న్యాయస్థానం నందు పార్టీషన్ కొరకు దావా వేసినారు. అటి దావా తేది. 28-11-2023న వాయిదా ఉన్నది. కావున పైన తెలిపిన కేసులో ప్రతివాది నెం.4,5,7,12 నుండి 23 మరియు 25 వరకు వారి హాజరు కొరకు ఉన్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు నెం.4 నుండి 25వరకు ది. 28-11-2023న ఉ.గం. 10-30ని||లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**కోర్టు వారి అనుమతితో**

**జి. మోజెస్ క్రిష్టపర్.** నోటరీ, న్యాయవాది, ఖమ్మం

ఇ.నెం. 15-11-193/301, ఓం సాయి బృందావనం,

వి.డి.ఓస్ కాలనీ,ఖమ్మం, సెల్ : 9849128958

ఖమ్మం.
ది.17-11-2023


# ఎన్నికల్లో ప్రలోభాలను నియంత్రించాలి

**కలెక్టర్ వీపీ గౌతమ్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 18: జిల్లాలో అధికారులు సమన్వయంతో ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్, బ్యాంకర్లు, ఇన్ కంట్యాక్స్ అధికారులతో ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాల నియంత్రణకై చేపట్టే చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర రాష్ట్ర, అంతర జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి గోడౌన్లు, ఫంక్షన్ హాళ్లు, వేర్ హౌజుల్లో నిల్వలను ఉంచే అవకాశం ఉన్నందున తనిఖీలు చేపట్టాలన్నారు. సరిహద్దుల్లోని ఇతర రాష్ట్ర ప్రాంతాల్లో డబ్బు, ఇతర నిల్వలు చేసి, తరలించే ప్రయత్నం చేస్తారని, అప్రమత్తంగా ఉండి, ఇవి జరగకుండా చూడాలన్నారు. బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల నివేదిక సమర్పించాలని, ఆ నివేదికలో పెద్ద మొత్తంలో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములు సీజింగ్‌లో ప్రొటోకాల్ పాటించాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ ప్రసాదరావు, డీసీవో విజయకుమారి, ఎల్డీఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, ఏసీపీలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**HOUSE FOR SALE**

★ **ఖమ్మం** శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.13లో 95 లక్షల ఇల్లు మరియు సూర్యానగర్ దరిపల్లి ఇంజనీరింగ్ కాలేజి దగ్గర, 25, 65 లక్షలలో ఇల్లు అమ్మకం కలవు. సంప్ర 8185821113

KMM

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

**NT-314452**

**CHANGE OF NAME**

I, **ANAND PADAGADA**, S/o. Nagaswar Rao, M/o. Rangamani, R/o.H.NO. 2-3-96/7, Gold Complex, Gandhi Chowk, Khammam town, Khammam District, Telangana - 507003,TS. Changed my name from **ANAND PADAGADA** to **PEDAGAADA ANAND BABU,** S/o. **PEDAGAADA NAGESWAR RAO,** M/o.**PEDAGAADA RANGAMANI.** Hence forth, I shall be called as **PEDAGAADA ANAND BABU** for all purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616